ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన- 1 తేది:11.02.2015

విద్యుత్ శాఖలో ప్రస్తుతమున్న ఖాళీలు భర్తీ చేయడంతో పాటు, పెద్ద ఎత్తున చేపడుతున్న విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అవసరమయ్యే విధంగా అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇంజనీర్ల నియామకం చేపట్టాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. విద్యుత్ ఉత్పత్తి, విద్యుత్ శాఖలో ఖాళీలు తదితర అంశాలపై విద్యుత్ శాఖ కార్యదర్శి అరవింద్ కుమార్, జెన్ కో చైర్మన్ ప్రభాకర్ రావు తదితరులతో సచివాలయంలో బుధవారం ఉదయం సమీక్షించారు. 1948 మంది అసిస్టెంట్ ఇంజనీర్లను, 733మంది సబ్ ఇంజనీర్లను, మొత్తంగా 2681 మందిని ఇంజనీర్లుగా నియమించాలని నిర్ణయించారు. జెన్ కోలో 1080మంది, ట్రాన్స్ కోలో 398మంది, ఎస్పిడిసిఎల్ లో 580మంది, ఎన్పిడిసిఎల్లో 623మందిని నియమిస్తారు.

...........................................................................................................................

**సిపిఆర్ఓ టు సియం**